


‘జీవన్ ఫౌండేషన్’ ఆధ్వర్యంలో దివ్యాంగులకు పలు అంశాలపై ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని సినీ దర్శకనటుడు శశికుమార్ ఆదివారం ప్రారంభించారు. ఈ ర్యాలీ మెరీనా తీరంలోని గాంధీ విగ్రహం నుంచి వివేకానంద హౌస్ వరకు కొనసాగింది.

Eenadu

# మయో ర్యాలీ

Sakshi



ఆదివారం ఉదయం స్థానిక మెరీనా సముద్రతీరంలో మస్కులర్ డిస్ట్రోఫీ గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన మయో ర్యాలీ-2016 కార్యక్రమాన్ని నటుడు, దర్శక నిర్మాత శశికుమార్ ప్రారంభించారు.

- తమిళసినిమా

Andhra Jothi

# కండరాల బలహీనతపై అవగాహన

## మెరీనాబీచ్‌లో చిన్నారులతో మాయో ర్యాలీ




మస్కులర్ డిస్ట్రోఫీ చిన్నారులతో ర్యాలీ ప్రారంభిస్తున్న నిర్వాహకులు

**టి.నగర్:** చిన్నారుల్లో పొడసూపే 'మస్కులర్ డిస్ట్రోఫీ' (జన్యులోపాలతో ఏర్పడే కండరాల బలహీనత) వ్యాధిపై అవగాహన కల్పించేలా స్థానిక మెరీనా బీచ్‌లో 'మాయో ర్యాలీ-2016' పేరుతో ఆదివారం ఉదయం బాలబాలికలతో ర్యాలీ జరిపారు. రాయపేటలోని జీవన్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ ర్యాలీని ప్రముఖ తమిళ సినీనటుడు శశికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గర్భస్థ శిశువులలోనే ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉందని, ఆ సమయంలో తగు వైద్య పరీక్షలు చేసుకుంటే ఇలాంటి లోపాలతో బిడ్డలు పుట్టరని చెప్పారు. ఈ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ, లభిస్తున్న వైద్యం గురించి ప్రచారం చేస్తూ ఈ ర్యాలీని నిర్వహించడపట్ల జీవన్ ఫౌండేషన్‌ను అభినందిస్తున్నానని చెప్పారు. చిన్నబిడ్డలలోనే ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తుందని, ముందు జాగ్రత్త చికిత్స తీసు కుంటేనే వ్యాధిని నిరోధించగలమని చెప్పారు. ఈ ర్యాలీలో మస్కులర్ డైస్ట్రొఫీతో బాధపడుతున్న చిన్నారులు చేత ప్లకార్డులు పట్టుకుని పాల్గొన్నారు.. సుమారు గంటసేపు ఈ ర్యాలీ కొనసాగింది. వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు సైతం ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.